ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152
షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

PL.NO.IR/RNP/SV/26/2026
సంపుటి : 03 సంచిక : 232
గురువారం 03 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## గోదావరి జలాలు తెచ్చిన చంద్రబాబుకు
# ఉత్తరాంధ్ర రైతుల జేజేలు..

- పాయకరావుపేటలో పండగ వాతావరణం
- దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
- పాయకరావుపేట వద్ద నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- ఇక ఉత్తరాంధ్రకే వలసలు వస్తాయన్న ముఖ్యమంత్రి
- గోదావరి జలాలు తీసుకొచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

దశాబ్దాల కాలం నాటి కల సాకారమైంది. ఉత్తరాంధ్ర బీళ్లకు జీవం పోసేందుకు గోదారమ్మ పరవళ్లు తొక్కుతూ తరలివచ్చింది. ఈ చారిత్రక ఘట్టంతో పులకించిపోయిన ఉత్తరాంధ్ర రైతులు, ప్రజలు.. తమ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మనసారా కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ నుంచి గోదావరి జలాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి, ఈ అపూర్వ ఘట్టానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు.బుధవారం పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఉత్తరాంధ్ర భూముల్లోకి అడుగుపెట్టిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి ఇచ్చారు. అరుణ వర్ణంలో ప్రవహిస్తున్న పవిత్ర జలాలను శిరస్సున చల్లుకుని, భావోద్వేగంతో కాలువలో నిల్చుని పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించారు. అనంతరం గోదావరి తల్లికి సాష్టాంగ నమస్కారం చేసి తన ప్రణామం అర్పించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన స్థానిక రైతులు, మహిళలు హారతులు పడుతూ, పూలు చల్లుతూ గోదారమ్మకు స్వాగతం పలికారు.



### ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుంది: సీఎం

అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలతో కళకళలాడతాయి. అన్నవరం సత్యదేవుడి ఆశీస్సులతో అనకాపల్లికి వచ్చిన గోదారమ్మను.. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు, ఆపై అరసవల్లి సూరీడి పాదాల వద్దకు తీసుకెళ్లి, వంశధార వరకు గోదావరి జలాలను తరలిస్తాం" అని స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టు ద్వారా తొలి దశలో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ కోసం ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని, మరో రూ.800 కోట్లతో మిగిలిన పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నీటితో విశాఖ, అనకాపల్లి పారిశ్రామిక, తాగునీటి అవసరాల కోసం 23.44 టీఎంసీలు తరలించనున్నట్టు వివరించారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు

"2019లో వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసింది. డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసింది. 2024లో ప్రజలు కూటమిని గెలిపించి పోలవరానికి శాప విముక్తి కలిగించారు" అని చంద్రబాబు విమర్శించారు. ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం ఉన్నాయని కొనియాడారు.

### అభివృద్ధికి చిరునామాగా ఉత్తరాంధ్ర

"గతంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లేవారు. ఇకపై ఉత్తరాంధ్రకే ▶మిగతా 2లో



# ప్రపంచవ్యాప్త సంక్షోభంలోనూ భారత్ పురోగమనం

- 7.8శాతం జీడీపీ వృద్ధి రేటుపై ప్రధాని మోదీ హర్షం
- నిరాశవాదుల అసత్యారోపణలు తేలిపోయాయంటూ వ్యాఖ్య
- విదేశాల్లో.. విహారాలు, వివాహ వేడుకలు వద్దని పునరుద్ఘాటన

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 02)

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మన దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదు కావడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సాయుధ ఘర్షణలు కొనసాగుతూ సరఫరా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితుల్లోనూ భారత్ అభివృద్ధిపథంలో ముందుకు కొనసాగుతోందని తెలిపారు. ▶2లో

# నరసరావుపేట జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్

- పల్నాడు జిల్లాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
- నరసరావుపేట జేఎన్టీయూకేలో నూతన హాస్టల్ భవనాల ప్రారంభం
- రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం
- గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో వసతి గృహాల నిర్మాణం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు



# భాజపా జాతీయ నేత, మంత్రి సత్యకుమార్‌కు కీలక బాధ్యతలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

భాజపా జాతీయ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా సత్యకుమార్‌ను నియమించింది. మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ సందర్భంగా దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలు జరగనున్నాయి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 17 వరకు భాజపా, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాలకు సత్యకుమార్ దక్షిణాది రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించనున్నారు.

# నెల రోజుల పాటు సేవా సంకల్ప ఉత్సవాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రజాసేవను వివరించేందుకు దేశవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి అక్టోబరు 17 వరకు 'సేవా సంకల్ప ఉత్సవాలు' నిర్వహించనున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. విజయవాడలో మంగళవారం నిర్వహించిన సేవా సంకల్ప ఉత్సవాల రాష్ట్ర కార్యశాలలో ఆయన మాట్లాడారు. 'సమస్యలు, సవాళ్లు ముందుగానే గుర్తించి వాటికి పరిష్కారాలు చూపుతూ మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా 25 ఏళ్లపాటు సేవలందించారు' అని పేర్కొన్నారు. సేవా సంకల్ప ఉత్సవాల దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్ నిర్మాణంలో యువత పాత్రపై వారికి అవగాహన కల్పించాలి. వికసిత్ భారత్ నిర్మాణం ప్రధాని మోదీ ఒక్కరి బాధ్యత కాదు.. ప్రతి ▶మిగతా 2లో



# గోదారమ్మకు సాష్టాంగ ప్రణామం.. కాలువలో నిల్చొని చంద్రబాబు జలహారతి..



**పాయకరావుపేట వద్ద ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసిన సీఎం చంద్రబాబు**

**కాలువలోకి దిగి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి**

**నాలుగు జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు**

**గోదావరి జలాలకు అడుగడుగునా నీరాజనాలు పలికిన ఉత్తరాంధ్ర ప్రజలు**

**జలాలను ఉత్తరాంధ్రకు తెచ్చిన చంద్రబాబుకు రైతుల కృతజ్ఞతలు**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల దాహార్తిని తీరుస్తూ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా పయనించి వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న గోదావరి జలాలకు, స్వయంగా కాలువలోనే నిల్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణ వర్ణంలో ప్రవహిస్తున్న గోదారమ్మకు పుష్పాలు సమర్పించి, జలహారతి ఇచ్చి తన కృతజ్ఞతను చాటుకున్నారు. పవిత్ర గోదావరి జలాలను శిరస్సుపై చల్లుకున్న అనంతరం, ఉద్విగ్నభరిత వాతావరణంలో గోదావరి ప్రవాహానికి సాష్టాంగ నమస్కారం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.బుధవారం పాయకరావుపేటలో జరిగిన ఈ చారిత్రక కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, నారాయణ, అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి, ఎంపీలు చింతకాయల విజయ్, సీఎం రమేశ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా సాంప్రదాయ కోలాటంతో కళాకారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. రూ.4,192 కోట్ల వ్యయంతో నిర్మించిన పోలవరం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన ఈ నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 23.44 టీఎంసీల గోదావరి జలాలతో విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక, తాగు, సాగునీటి అవసరాలు తీరనున్నాయి. ఈ నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేందుకు జలవనరుల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనివల్ల పుష్కర, ఏలేరు, పంపా, తాండవ, వరహా, మామిడిగెడ్డ ఆయకట్టు కింద ఉన్న మొత్తం 46,620 ఎకరాలు స్థిరీకరణ కానున్నాయి.

గోదావరి జలాలు తమ ప్రాంతానికి రావడంతో స్థానిక ప్రజలు, రైతులు ఆనందోత్సాహాలతో పులకించిపోయారు. కాలువకు ఇరువైపులా నిల్చుని ప్రవాహానికి అడుగడుగునా పుష్పాంజలి ఘటిస్తూ, హారతులు పడుతూ గోదారమ్మకు స్వాగతం పలికారు. తమ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు







మొదటిపేజీ తరువాయి

### గోదావరి జలాలు తెచ్చిన చంద్రబాబుకు

## ఉత్తరాంధ్ర రైతుల జేజేలు..

వలసలు వచ్చే పరిస్థితి కల్పిస్తాం. విశాఖ ఏఐ పట్నంగా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా మారుతుంది. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఈ ప్రాంతం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లకు నీటి కొరత వస్తుందన్నది తప్పుడు ప్రచారమని, వాటికి అవసరమైన 5 టీఎంసీల కంటే ఎడమ కాలువ ద్వారా ఎన్నో రెట్ల నీరు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం, ప్రాజెక్టు కోసం కృషి చేసిన ఇంజినీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్త సంక్షోభంలోనూ భారత్ పురోగమనం

కొందరు నిరాశవాదుల అసత్య ప్రచారాల్లోని డొల్లతనాన్ని ఇది బహిర్గతం చేసిందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. దేశం మరింతగా పురోగమిస్తూ స్వయంసమృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు.'దేశ ప్రజలకు అభినందనలు. జీడీపీ 7.8% వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోంది' అని మోదీ పేర్కొన్నారు. 'స్వతంత్ర భారత్ 100 ఏళ్లను పూర్తిచేసుకునే నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మనం ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉంది. స్వదేశీ వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే..దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. స్వావలంబనకు అధిక ప్రాధాన్యమివ్వాలి. వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. పర్యాటక వినోదాల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. భారత్‌లోనే వివాహం చేసుకోండి. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'విద్యార్థుల ప్రతిధ్వని' (ఛాత్రోం కీ గూంజ్' ప్రచారంపై ప్రధాని మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కొందరి 'అబద్ధాల ప్రతిధ్వని' (ఝూట్ కీ గూంజ్)ని ఛేదించుకుని దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందన్నారు. నిరాశలో కూరుకుపోయిన కొందరు వ్యక్తులు అసత్యాలను వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## నెల రోజుల పాటు సేవా సంకల్ప ఉత్సవాలు

ఒక్కరి సమష్టి బాధ్యతగా ప్రజలకు వివరించాలి' అని సూచించారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన రాష్ట్ర కార్యశాలలో రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో (జేఎన్టీయూ కాకినాడ పరిధి) నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి గృహాలను నిర్మించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత హాస్టల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## నరసరావుపేట జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో (జేఎన్టీయూ కాకినాడ పరిధి) నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి గృహాలను నిర్మించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత హాస్టల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.






ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
03.09.26 గురువారం


# అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది.. ఇది ఖాయం.. రాసిపెట్టుకోండి

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి చేరిన గోదావరి జలాలు
- రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామన్న హామీని నెరవేర్చామని చెప్పిన సీఎం చంద్రబాబు
- భవిష్యత్తులో సింహాచలం, అరసవల్లికి నీటిని తరలిస్తామని ప్రకటన
- గత ప్రభుత్వం విధ్వంసం చేస్తే, తాము అభివృద్ధి చేస్తున్నామని విమర్శ
- ఉత్తరాంధ్రను ఉన్నతాంధ్రగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి గడ్డపై అడుగుపెట్టాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని, దాని ఫలితమే ఈ జలయజ్ఞమని అన్నారు.

### మాట నిలబెట్టుకున్నాం.. పునర్నిర్మాణం చేస్తున్నాం

గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆ దీవెనల ఫలితమే నేడు అనకాపల్లికి గోదావరమ్మను తీసుకురావడం. మొన్న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మను మార్కాపురానికి తరలించాం. ఈరోజు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరిని అనకాపల్లికి తీసుకొచ్చాం. ఇది ఒక చారిత్రక ఘట్టం" అని ఆయన అన్నారు.

హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు తూర్పు కనుమలు, అడవులు, వాగులను దాటుకుని తరలివస్తున్న గోదావరి జలాలను చూసి ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. "అనకాపల్లి బెల్లం ఎంత తీయగా ఉంటుందో, ఈ రోజు అంతే తీయగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని సీఎం వ్యాఖ్యానించారు.

### ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే జల ప్రణాళిక

ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, వచ్చే ఏడాది సింహాద్రి అప్పన్న చెంతకు, ఆ తర్వాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలను తీసుకెళ్లి వంశధార నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "గలగల గోదావరి, బిరబిరా కృష్ణమ్మ అని పాటల్లో విన్నాం. ఇప్పుడు దానిని నిజం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఈ జల విజయం ప్రజల విజయం," అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఈ ప్రాజెక్టును అనుసంధానించి 12 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 3,200 కోట్లు ఖర్చు చేస్తామని, 2028 నాటికి వాటిని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.



### గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019 నాటికి మేము పోలవరం పనులను 72% పూర్తి చేశాం. కానీ తర్వాత వచ్చిన గడ్డలి పార్టీ నిర్లక్ష్యంతో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు గోదావరి పాలయ్యే పరిస్థితికి వచ్చింది. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు పెట్టని ఆ నాయకుడు, తన నివాసం కోసం రుషికొండలో ప్యాలెస్‌కు రూ. 500 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ డబ్బుతో నాలుగైదు ప్రాజెక్టులు పూర్తయ్యేవి" అని ఆయన ఆరోపించారు.

విశాఖకు డేటా సెంటర్ వస్తే నీరు, విద్యుత్ కొరత వస్తుందని ఇప్పుడు పేటీఎం బ్యాచ్‌తో ప్రచారం చేయిస్తున్నారని, కానీ ఐదు డేటా సెంటర్లకు అవసరమైన దానికంటే వందల రెట్లు ఎక్కువ నీటిని ఇచ్చే శక్తి తమకుందని స్పష్టం చేశారు. భోగాపురం, వెలిగొండలాగే ఈ ప్రాజెక్టు క్రెడిట్‌ను కూడా దొంగిలించేందుకు గత పాలకులు ప్రయత్నిస్తారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దార్శనికత

"సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు. జలం ఉంటేనే జీవం, జీవితం," అని చంద్రబాబు అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా మొత్తం 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని, పరిశ్రమలకు 23 టీఎంసీల నీటిని కేటాయిస్తామని వివరించారు. అదానీ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, గ్రీన్ హైడ్రోజన్, సెమీ కండక్టర్, ఫార్మా వంటి పరిశ్రమలతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. "ఒకప్పుడు హైదరాబాద్ పక్కన రంగారెడ్డి ఎలా అభివృద్ధి చెందిందో, రేపు అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది. ఉత్తరాంధ్ర నుండి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు వస్తారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా, ఉన్నతాంధ్రగా మారుతుంది. ఇది ఖాయం, రాసిపెట్టుకోండి" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### ప్రజలకు పిలుపు.. భవిష్యత్తుకు భరోసా

గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమ, పురుషోత్తపట్నం ద్వారా నదుల అనుసంధానం చేశానని, ఇప్పుడు అనకాపల్లికి నీరు తెచ్చానని, రాబోయే మూడేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. "పాలకులం కాదు, మీకు సేవకులం. పదవి అంటే పెత్తనం కాదు, జవాబుదారితనం. మాకు అహంకారం లేదు, అంకితభావం ఉంది" అని అన్నారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'తో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# వచ్చే సెప్టెంబరు నాటికి 100% అక్షరాస్యత

**ఒక్క ఏడాదిలోనే అక్షరాస్యులైన 25 లక్షల మంది వయోజనులు**

**1.64 లక్షల మందిని బడిలో చేర్పించాలి**

**పాఠశాల, ఇంటర్మీడియట్ విద్య సమీక్షలో మంత్రి లోకేశ్**

**పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేశ్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు అధికారులందరూ కృషిచేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఉండవల్లి నివాసంలో మంగళవారం పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. "అక్షరాంధ్ర కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. 2024నాటికి దేశంలోనే అట్టడుగున రాష్ట్ర అక్షరాస్యత 72.6% ఉండగా.. కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా 25 లక్షల మంది అక్షరాస్యులుగా మారారు. ఇందుకు కేంద్రం అభినందించడం హర్షణీయం. 2027 సెప్టెంబరు నాటికి వందశాతం అక్షరాస్యత సాధన దిశగా పనిచేయాలి" అని ఆదేశించారు.

### బడి బయట పిల్లల్ని బడిలో చేర్పించాలి

"బడిఈడు పిల్లలందర్నీ గుర్తించి, పాఠశాలల్లో చేర్పించాలి. బడి బయట ఉన్న 1,64,821 మంది పిల్లలను బడిలో చేర్పించేలా అధికారులు చొరవచూపాలి. 85.41% ఉన్న విద్యార్థుల హాజరును పెంచేందుకు కృషిచేయాలి. ఏఐ సమర్థ్ ఇనీషియేటివ్ ద్వారా ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మధ్యాహ్నభోజన పథకం నాణ్యత విషయంలో రాజీపడే పరిస్థితి లేదు. రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణపై అధికారులను మంత్రి అభినందించారు.

### 192 మందికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ నెల 5న విజయవాడలో 192 మంది ఉపాధ్యాయులను సన్మానించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రికి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల హాజరు 98.97%కు పెరిగిందని, బడి బయట ఉన్న పిల్లల్లో 33వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని వెల్లడించారు. అక్షరాంధ్ర కార్యక్రమం కింద వచ్చే ఏడాది మార్చి నాటికి 25లక్షలు, సెప్టెంబరు నాటికి మిగిలిన 27లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు తెలిపారు. గతేడాదితో పోల్చితే ఇంటర్మీడియట్‌లో 10వేల ప్రవేశాలు పెరిగాయని పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాల కోసం మరో రూ.100 కోట్లు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

'స్వచ్ఛ గోదావరి–పవిత్ర పుష్కరాలు' పేరుతో గోదావరి పరీవాహక ప్రాంత గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా మరో రూ.100 కోట్లు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖల ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కాలుష్య నియంత్రణ మండలి నుంచి ఇప్పటికే రూ.100 కోట్లు విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 'పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల ద్వారా కేటాయించిన నిధులతో బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, పోలవరం జిల్లాల పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో రూ.90 కోట్లతో 111 రహదారుల పనులు చేపట్టనున్నాం. వీటి ద్వారా సుమారు 141 కిలోమీటర్ల మేర సిమెంట్, తారు రోడ్లు అందుబాటులోకి రానున్నాయి. ఇంకో రూ.10 కోట్లతో ప్రతి ఘాట్‌వద్ద తాగునీటి సదుపాయం కల్పిస్తున్నాం' అని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

# మోసపూరిత, హత్యా రాజకీయాలు వైసీపీవే

## మాగుంట వ్యాఖ్యలపై వైసీపీ నేతల తీరు ఆక్షేపణీయం

### వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టంబర్ 2)**

మోసపూరిత, హత్యా, రాజకీయాలు వైసీపివేనని మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. గత రెండు రోజుల క్రితం వైసీపి జడ్పీటీసి సభ్యులు అక్కిదాసరి ఏడుకొండలు వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం పై, ప్రభుత్వం పై చేసిన అసత్య వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బుధవారం సాయంత్రం పొదిలి పట్టణంలోని ఫైనాన్స్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు స్పందించి మాట్లాడారు. 1996లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాన చేసి ప్రాజెక్టు పూర్తిచేసి పశ్చిమ ప్రాంత రూపురేఖలను మార్చారన్నారు. ఆ ఘనత చంద్రబాబునాయుడుదేనని అన్నారు. పచ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందకు కృషి చేసిన ముఖ్యమంత్రిని వైసీపి నాయకులు నెత్తిన పెట్టుకొని పూజించుకోవాలన్నారు. వేలకోట్లు అవసరమున్నాయని తెలిసి కూడా జాతికి అంకితం చేస్తున్నాని చెప్పిన జగన్‌రెడ్డిని 2024లో ఏవిధంగా బుద్ధిచెప్పారో గుర్తు చేసుకోవాలన్నారు. నిర్వాసితులకు పైసా కూడా ఇవ్వకుండా జాతికి అంకితం చేస్తున్నానని చెప్పి మోసాలు చేయడం వైసీపీకే తగునన్నారు. జడ్పీటిసి ఏడుకొండలు పూర్తిగా అవగాహనతో మాట్లాడాలన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను సోషల్ మీడియా గ్రూపులో రాస్తే దానిని చదవడం సిగ్గు చేటన్నారు. నీతిగా నిజాయితీగా రాజకీయలు చేయాలన్నారు. తెలిసి తెలియకుండా మాట్లడటం సరికాదన్నారు. అదే విధంగా తాను వైసీపీ పార్టీ అప్పటి పరిస్థితుల దృష్ట్యా పైసీపీకి మద్ధతు ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో చేసిన కాంట్రాక్టు బిల్లులు రాకపోతే కోర్టుకు వెళ్లి బిల్లులు తెచ్చుకున్నానని, ఎవరిని దేహి అని అడగలేదన్నారు. వైసీపి నాయకుల్లా కల్లబొల్లి మాటలు చెప్పే సంస్కృతి నాది కదన్నారు. మా నాయకుడు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాకు అలాంటి సంస్కృతి నేర్పించలేదన్నారు. ఇప్పటికైనా వైసీపి నాయకులు మాట్లాడేటప్పుడు పూర్తిగా వివరాలు తెలుసుకొని మాట్లాడటం నేర్చుకోవాలని హితవుపలికారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మోరబోయిన బాబురావు, గొట్లగట్టు మాజీ సర్పంచ్ సుఖదేవ్, నాగరాజుకుంట సొసైటీ అధ్యక్షులు కనకం నరసింహారావు, ఇతర టీడీపి నాయకులు ఉన్నారు.



# రాజకీయాల్లో మార్పు కోసమే జనసేన యువజన విభాగం

**పిఠాపురంలోనే ఆవిష్కరణ: నాదెండ్ల మనోహర్**

**పిఠాపురంలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

పిఠాపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం సెప్టెంబర్ 2న పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆవిష్కృతమవుతోంది. రాజకీయాల్లో మార్పుకోసం 'దేశమే ఫస్ట్' నినాదంతో యువత బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. మంగళవారం ఆయన పిఠాపురంలో పర్యటించి, యువజన విభాగం ఆవిష్కరణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలోనే యువజన విభాగం ఆవిష్కరణ జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆవిష్కరణ ఉత్సవాలను పార్టీశ్రేణులు నిర్వహిస్తాయని తెలిపారు. మంత్రి వెంట కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శివశ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే దొరబాబు, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ సత్య, పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ సుధీర్ ఉన్నారు.

# శతాబ్దం నాటి భూ సమస్యకు పరిష్కారం చూపించాం

**మంత్రి అనగాని సత్యప్రసాద్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

లబ్ధిదారులతో రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీ భాష్యం రామకృష్ణ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు తదితరులువట్టిచెరుకూరులో శతాబ్దం నాటి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇలాంటి భూసమస్యలే ఉన్న 300 గ్రామాల్లో పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 'మీ భూమి- మీహక్కు' కార్యక్రమం ద్వారా 22ఏ జాబితాలో ఉన్న ఏటుకూరు, వట్టిచెరుకూరు, పుల్లడిగుంట గ్రామాల్లోని 812 ఇళ్లలో నివాసం ఉంటున్న కుటుంబాలకు శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అధ్యక్షతన మంగళవారం జరిగింది. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 15న తర్వాత రెవెన్యూ, దేవాదాయ, వక్ఫ్‌బోర్డు అధికారులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల్లో 150 సంస్కరణలను తీసుకొచ్చామని తెలిపారు. జీవో నంబరు 30 ప్రకారం అభ్యంతరకర భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న 35 వేల మంది పేదలకు రెగ్యులరైజ్ చేశామన్నారు. భూసమస్యలు, ఎరువుల విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం వైపు తీసుకెళ్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఉత్తర అమెరికా ఏపీ అధికార ప్రతినిధి కోమటి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, తెలంగాణలో వానలు.. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక

**తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడి**

**13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**ఏపీలో సెప్టెంబర్ 5 వరకు వర్షాలు కురిసే అవకాశం**

**బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వెళ్లవద్దని హెచ్చరిక**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

తెలుగు రాష్ట్రాల్లో రానున్న కొద్దిరోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, తెలంగాణలోని హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో అల్పపీడనం కొనసాగుతుండగా, దానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీనికి తోడు, మధ్యప్రదేశ్ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతోందని, వీటి ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు చేపల వేట కోసం బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద ఉండరాదని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

# నా జీవితంలో మీరే ఫస్ట్ హీరో.. చిరంజీవి పోస్టుపై పవన్ భావోద్వేగ స్పందన

**తండ్రి స్థానంలో నిలిచి దారి చూపారని కొనియాడిన పవన్ కల్యాణ్**

**చిన్నప్పటి నుంచి తనపై చూపిన విశ్వాసం, మద్దతు ఎంతో ప్రత్యేకం అని వెల్లడి**

**మీ ఆశీస్సులతో ముందుకు సాగుతానంటూ అన్నయ్యకు ధన్యవాదాలు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

తన పుట్టినరోజు సందర్భంగా అన్నయ్య, మెగాస్టార్ చిరంజీవి అందజేసిన శుభాకాంక్షలకు జనసేనాని, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితంలో చిరంజీవి స్థానం ఎంతటిదో వివరిస్తూ బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక భావోద్వేగభరితమైన పోస్ట్‌ను పంచుకున్నారు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ సందేశం మరోసారి చాటిచెప్పింది.

"మీ ప్రేమ, ఆప్యాయత, శుభాకాంక్షలకు హృదయపూర్వక ధన్యవాదాలు అన్నయ్యా. చిన్నతనం నుంచి నాపై మీరు చూపిన విశ్వాసం, మద్దతు నా జీవితంలో ఎంతో ప్రత్యేకం. తండ్రి స్థానంలో నిలిచి నాకు మార్గనిర్దేశం చేశారు. నా జీవితంలో మీరే తొలి హీరో" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

"జీవితంలో గమ్యం తెలియని రోజుల్లో నాకు దిశానిర్దేశం చేసిన మీ మాటలు, ఆలోచనలు నేటికీ నాలో సజీవంగా ఉన్నాయి. కుటుంబం పట్ల మీకున్న మమకారం, సమాజం పట్ల మీ బాధ్యత, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే మీ తపనను చూస్తూ పెరిగాను. ఆ అనుభవాలే నా ఆలోచనలకు దిశానిర్దేశం చేశాయి. మీరు నా జీవితంలో ఎప్పటికీ మార్గదర్శిగానే ఉంటారు. మన ఇలవేల్పు శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు, మీ దీవెనలతో ముందుకు సాగుతాను" అని ఆయన తన పోస్ట్‌లో వివరించారు.

అంతకుముందు, చిరంజీవి తన తమ్ముడు పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ సందేశాన్ని ఉంచారు. ఉప ముఖ్యమంత్రిగా గ్రామాభివృద్ధి, గిరిజన సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పవన్ కనబరుస్తున్న అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. పిఠాపురం ప్రజలను తన సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారని కొనియాడారు. ప్రజా సేవలో నిమగ్నమైన పవన్ కల్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు చిరంజీవి పేర్కొన్నారు.

# క్రెడిట్ కొట్టేసేందుకే స్టంట్లు.. కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు

**సాగునీటి ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వాన్ని విమర్శించిన జగన్**

**పాత ప్రాజెక్టులకు క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ**

**పురుషోత్తపట్నం నీటిని పోలవరం నీళ్లుగా చూపిస్తున్నారన్న జగన్**

**వైఎస్సార్ హయాంలోనే 79 శాతం కాలువ పనులు పూర్తయ్యాయని వెల్లడి**

**ప్రజాధనంతో ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్లు చేస్తోందని విమర్శ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ, వాటిని పోలవరం ప్రాజెక్టు జలాలుగా చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.

# కూకట్‌పల్లిలో పవన్ కల్యాణ్ బర్త్‌డే వేడుకలు.. సందడి చేసిన సాయి దుర్గా తేజ్

**నేడు (సెప్టెంబరు 2) పవన్ కల్యాణ్ పుట్టినరోజు**

**తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు**

**కూకట్‌పల్లిలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు జరిపిన అభిమానులు**

**ముఖ్య అతిథిగా హాజరైన హీరో సాయి దుర్గా తేజ్**

**చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, పవన్ మేనల్లుడు సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అభిమానులు, జనసేన కార్యకర్తల మధ్య ఆయన ఈ సంబరాల్లో పాల్గొన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గోపాల్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయి దుర్గా తేజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి చిన్నారులతో కలిసి ఆయన పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం పవన్ కల్యాణ్‌కు తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అభిమానులు, జనసేన మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అనంతరం, పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సాయి దుర్గా తేజ్ సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి, రక్తదానం వంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను, వాలంటీర్లను అభినందించారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ కార్యక్రమం కేవలం పవన్ కల్యాణ్‌పై అభిమానాన్ని చాటడమే కాకుండా, సామాజిక సేవ, సమాజ సంక్షేమాన్ని ప్రోత్సహించే ఒక మంచి అవకాశంగా నిలిచింది. పవన్ పుట్టినరోజును ఒక సేవా కార్యక్రమంగా జరపడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఇరాన్ వార్ నుంచి ఆ నౌక వస్తోంది.. చిక్కుల్లో థాయ్ సెక్స్ వర్కర్లు..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 02)

పశ్చిమాసియా ఉద్రిక్తతలు మొదలైన దగ్గరి నుంచి అక్కడి సముద్ర జలాల్లో మోహరించి ఉన్న అమెరికా విమాన వాహకనౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్ ఇప్పుడు తిరుగుపయనమైంది. అందులో 5000 మందివరకు యూఎస్ నావికులు, మెరైనర్లు విధులు నిర్వర్తిస్తున్నారు . 200 రోజులకు పైగా వారు జలాల్లోనే ఉండటంతో కనీస సదుపాయాలు లేక తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కొందరు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లూ ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం ఆ నౌక థాయ్‌లాండ్‌లోని పట్టాయాకు చేరనుంది. ఇలాంటి సమయంలో నగరంలోని సెక్స్‌వర్కర్లను లక్ష్యంగా చేసుకుని అక్కడి పోలీసులు దాడులు చేయడం చర్చనీయాంశంగా మారింది.థాయ్ రాజధాని బ్యాంకాక్‌కు 150 కిలోమీటర్ల దూరంలో పట్టాయా నగరం ఉంటుంది. ఈ సిటీ నైట్‌లైఫ్, బీచ్‌లకు ఫేమస్. ఇప్పుడు దానికి కొన్ని కిలోమీటర్ల దూరంలోని లేమ్ చాబాంగ్ పోర్టు వద్ద యూఎస్ఎస్ అబ్రహాం లింకన్ లంగరు వేయనుంది. ఇంతకాలం గల్ఫ్‌జలాల్లో విధులు నిర్వర్తించడం ఆ నౌక చరిత్రలో ఇదే తొలిసారి. ఇప్పుడు అది వెనక్కి వచ్చిన తర్వాత నావికులు, మెరైనర్లు విశ్రాంతి తీసుకోవడానికి సమయం ఇవ్వనున్నారు. దీంతో ఈ నగరంలో వ్యభిచార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే బీచ్‌ల సమీపంలో, నైట్ లైఫ్ ఏరియాల్లో పెట్రోలింగ్‌ను పెంచారు. గత వారాంతంలో జరిపిన సోదాల్లో దాదాపు 50 మంది అనుమానిత సెక్స్‌వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే, నౌక వచ్చిన తర్వాత ఇక్కడి పరిస్థితి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉంటుందని చెప్పడం కష్టమని పోలీసులు వెల్లడించారు .ఇలాంటి నౌకల రాకతో ఇదొక ప్రతికూల అంశమే అయినా.. ఆర్థికంగా పట్టాయాకు కలిసొస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఆ నగరం ప్రధానంగా పర్యాటకం, వినోదరంగంపైనే ఆధారపడింది. అలాగే హోటళ్లు, రెస్టారంట్లు, బార్లు, దుకాణాలు, ఇతర వ్యాపారాలు మరింత లాభసాటిగా మారతాయని వ్యాపారవర్గాలు భావిస్తున్నాయి. వ్యభిచారం థాయ్‌లాండ్‌లో చట్టవిరుద్ధం. కానీ పట్టాయా, బ్యాంకాక్ సహా పలు పర్యాటక ప్రాంతాల్లో అది విరివిగా కనిపిస్తుంటుంది.

**వియత్నాం యుద్ధంతో మారిన పట్టాయా స్టైల్..**

ఒకప్పుడు మత్స్యకారుల గ్రామంగా ఉన్న పట్టాయా.. ఇప్పుడు వినోద కేంద్రంగా మారింది. అందుకు వియత్నాం యుద్ధమే కారణం. నాడు థాయ్‌లాండ్‌లో మోహరించిన అమెరికా సైనికులు.. విశ్రాంతి, వినోదం కోసం పట్టాయాకు వచ్చేవారు కాలక్రమంలో అదొక పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందింది.ఇదిలాఉంటే.. ఫిబ్రవరి నెలలో అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ప్రారంభమైన యుద్ధం ఇంకా కొనసాగుతోంది. మామూలుగా పసిఫిక్ మహాసముద్ర జలాల్లో ఉండే శాన్‌డియాగో పోర్ట్ వద్ద అబ్రహాం లింకన్‌ను మోహరించి ఉంచుతారు. కానీ పశ్చిమాసియా ఉద్రిక్తతలకు కొన్ని వారాల ముందు అది గల్ఫ్ జలాల్లోకి ప్రవేశించింది. నాటి నుంచి అక్కడే విధుల్లో ఉన్న ఈ నౌక.. ఇటీవలే గల్ఫ్ జలాలను వీడింది.

# రాష్ట్రంలో సాగునీటి పండుగ.. చంద్రబాబు అపర భగీరథుడు: పట్టాభి

**రాష్ట్రంలో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందన్న పట్టాభి**

**గోదావరి-కృష్ణా అనుసంధానాలతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని వ్యాఖ్య**

**వైసీపీ నేతలు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 02)

ఆంధ్రప్రదేశ్‌లో నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రారంభించారని... పోలవరం కాలువను కూడా ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాలతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు.

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్‌ల క్యాలెండర్‌ను విడుదల చేసిందని, అందులో కేటాయించిన 36 ప్రాజెక్టుల్లో ఏకంగా 14 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికే చెందడం సీమ పట్ల చంద్రబాబుకు ఉన్న అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కుప్పంకు నీళ్లిచ్చామని చెప్పి ట్యాంకర్లతో నీటిని తెచ్చి డ్రామాలు ఆడారని.. కానీ చంద్రబాబు మాత్రమే నిజంగా కుప్పంకు నీటిని తీసుకెళ్లారని గుర్తుచేశారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజ్ కూడా పూయలేని చేతకానితనంతో నాటి ప్రభుత్వం విపత్తును కొనితెచ్చిందని విమర్శించారు. టీబీ డ్యామ్ గేట్లను యుద్ధప్రాతిపదికన మార్చి నీటి నిల్వపై భరోసా కల్పించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు.

వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించిన పట్టాభి... వారు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. రివర్స్ టెండరింగ్ పేరిట వేల కోట్లు దోచుకుని, పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి, పనులు 17 నెలలు నిలిచిపోవడానికి జగనే కారణమని ఆరోపించారు. జగన్ హయాంలో 'జలయజ్ఞం' కాస్త 'ధనయజ్ఞం'గా మారిందని... అనుమతులు లేని రాయలసీమ లిఫ్ట్ పేరుతో మట్టి పనుల కింద వైసీపీ నేత పెద్దిరెడ్డికి రూ.1,000 కోట్లు దోచిపెట్టారని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు కడుపుమంటతో అల్లాడిపోతున్నారని అన్నారు.



# 'అది విధ్వంసక చర్యే'.. పాక్‌లో ఆలయం కూల్చివేతను ఖండించిన భారత్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 02)

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఇటీవల దాదాపు వందేళ్ల పురాతన ఆలయం కూల్చివేతను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను విధ్వంసకర చర్యగా పేర్కొంది. ఈ వ్యవహారంలో అధికారుల ఉదాసీనత, శతాబ్దం క్రితం నాటి ఆలయాన్ని పరిరక్షించడంలో వారి వైఫల్యం ఆందోళనకరమని తెలిపింది."పాకిస్థాన్‌లో వందేళ్ల క్రితం నాటి ఆలయంపై జరిగిన విధ్వంసకాండను ఖండిస్తున్నాం. ఇలాంటి ఘటనలు ఆ దేశంలో మైనారిటీల దుస్థితిని, అలాగే వారి మత స్వేచ్ఛ, ప్రార్థనా మందిరాల విషయంలో జరుగుతున్న ఉల్లంఘనలను స్పష్టం చేస్తున్నాయి. సంబంధిత ఘటనపై పాకిస్థాన్ ప్రభుత్వం తక్షణమే పారదర్శకంగా విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా.. ఆ ఆలయాన్ని పునరుద్ధరించేందుకు చొరవ చూపాలి. మైనారిటీల భద్రత, వారి సాంస్కృతిక వారసత్వానికి భరోసా కల్పించాలి" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**ఆమె గౌను ఫ్యాషన్ కాదు.. 'ప్రసవ వేదన' కథ :** నరోవల్‌లోని సిరాజ్ గ్రామంలో ఉన్న ఆ ఆలయానికి సంబంధించిన స్థలాన్ని పక్కనే ఉన్న మదర్సాలో కలిపేందుకు మత ఛాందసవాదులు కూల్చివేతకు పాల్పడ్డారని స్థానిక ప్రజలు, మైనారిటీ సంస్థలు, రాజకీయ నేతలు పేర్కొన్నారు. అయితే, ఈ పాత ఆలయం భారీ వర్షాల కారణంగా ధ్వంసమయ్యిందని ప్రభుత్వం చెబుతోంది.

# హిమానీనదాలు.. కరిగితే ప్రమాదాలు

**30 ఏళ్లలో 12% తగ్గిన గ్లేసియర్ల వైశాల్యం**

**'ఆసియా వాటర్స్'పై ఆధారపడిన 200 కోట్ల మంది భద్రతకు ప్రమాదం**

**హిందూకుష్ హిమాలయాలపై ఐసీఐఎంఓడీ పరిశోధన నివేదిక**

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 02)

హిందూకుష్ హిమాలయ పర్వత ప్రాంతాల్లో నివసించే 24 కోట్ల మందితోపాటు దిగువన దాదాపు 175 కోట్ల మంది ప్రజల తాగు, సాగునీటి అవసరాలను హిమానీనద సరస్సులే(గ్లేసియర్ లేక్స్) తీరుస్తున్నాయి. గంగ, సింధు, బ్రహ్మపుత్ర వంటి 12 'ఆసియా వాటర్స్' నదుల ద్వారా ప్రజల ఆహారభద్రతతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తికి దోహదం చేస్తున్నాయి. అటువంటి హిమానీనదాలు వేగంగా కరుగుతుండటంతో భవిష్యత్తుపై ఆందోళనలు కమ్ముకుంటున్నాయి. 2011 నుంచి 2020 మధ్యకాలంలో హిందూకుష్ హిమాలయ ప్రాంతంలోని హిమానీనదాలు, దానికి మునుపటి దశాబ్దంతో పోలిస్తే 65% వేగంగా కరిగిపోయాయి. భూగోళ ఉష్ణోగ్రతలు, ఉద్గారాల ప్రవాహం ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దం చివరి నాటికి హిమాలయాల్లోని మంచులో 80% కరిగిపోయే అవకాశం ఉందని నేపాల్‌లోని కాఠ్‌మాండూ కేంద్రంగా పనిచేసే ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెయిన్ డెవలప్‌మెంట్(ఐసీఐఎంఓడీ) హెచ్చరించింది. వేల సంవత్సరాల నాటి హిమానీనదాలు వేగంగా కరిగితే ఎలాంటి విపత్తులు సంభవిస్తాయో.. తాజాగా నేపాల్‌లో ఉప్పొంగిన మంచు సరస్సులే నిదర్శనమని తెలిపింది. గత 30 ఏళ్ల(1990 నుంచి 2020)లో హిమానీనదాల వైశాల్యం 12%(7300 చ.కి.మీ.) తగ్గిందని, నీటి నిల్వలు, మంచు పరిమాణంలో 9% క్షీణత నమోదైందని ఐసీఐఎంఓడీ తన పరిశోధన నివేదికలో వెల్లడించింది.

**నివేదికలోని హెచ్చరికలు :** ప్రమాదకరంగా మారే అవకాశమున్న మంచు సరస్సులకు 10 కి.మీ. పరిధిలోనే 10 లక్షల మంది నివసిస్తున్నారు.

అత్యంత ప్రమాదకరమైన 200 సరస్సుల్లో కేవలం ఐదింటికి మాత్రమే శాశ్వత పర్యవేక్షణ కేంద్రాలున్నాయి. ఒక ప్రకృతి విపత్తు సంభవిస్తే ఆ సమాజ అభివృద్ధి ఏకంగా 20 ఏళ్లు వెనక్కు వెళ్తోంది. హిమాలయ పర్వతశ్రేణిలో 2100 నాటికి ఉష్ణోగ్రత 2 డిగ్రీలు పెరిగితే మంచు పరిమాణం సగం మాత్రమే మిగులుతుంది. అదే 3 డిగ్రీలు అయితే నాలుగో వంతుకు పడిపోతుంది.

హిమానీనదాలు కరిగిపోవడంతో నదుల్లో అత్యధిక ప్రవాహ పరిస్థితులు 2050 వరకు ఉంటాయి. ఆ తరువాత ప్రవాహాలు తగ్గిపోయి ఈ నదులపై ఆధారపడిన ప్రజల జీవన, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతుంది. 2025లో 12 ప్రధాన నదీ పరీవాహక ప్రాంతాల్లో సాధారణం కన్నా 23.6% తక్కువగా మంచు వర్షం నమోదైంది. ఇది గత 23 ఏళ్లలో అత్యల్పం.

2025లోనే 88 గిగా టన్నుల మంచు కరిగిపోయింది.

ప్రపంచంలో అత్యధిక ప్రాంతీయ నష్టం ఇది.



# మరో పేరు మార్పుకు ట్రంప్ యత్నం.. ఈసారి హర్మూజ్ జలసంధి వంతు!

**హర్మూజ్ జలసంధి పేరును 'ట్రంప్ స్ట్రెయిట్'గా మార్చాలని ట్రంప్ సూచన**

**ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో జలసంధిపై తీవ్ర ఉద్రిక్తతలు**

**ఇప్పటికే లేక్ ఒంటారియో, గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేర్లనూ మార్చిన ట్రంప్**

**జలసంధిని మూసివేసిన ఇరాన్.. పెరుగుతున్న అంతర్జాతీయ చమురు ధరలు**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 02)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ, వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి పేరును 'ట్రంప్ స్ట్రెయిట్'గా మార్చాలని ఆయన ప్రతిపాదించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా నెట్‌వర్క్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ చేశారు. ఇది అంతర్జాతీయంగా కొత్త చర్చకు దారితీసింది."ఇప్పుడు హర్మూజ్ జలసంధి యూఎస్ఏ నియంత్రణలో ఉంది కదా, మనం దాని పేరును 'ట్రంప్ స్ట్రెయిట్'గా మార్చేద్దామా? అమెరికా లాగే ఇది కూడా మునుపెన్నడూ లేనంత 'హాటర్'గా ఉంటుంది!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ జలమార్గంపై తమకే పూర్తి సార్వభౌమాధికారం ఉందని ఆయన ఇటీవలి వారాల్లో పదేపదే చెబుతున్నారు. అంతేకాకుండా దీనిని 'కొత్త అమెరికా భూభాగం'గా చూపిస్తూ ఒక మ్యాప్‌ను కూడా పోస్ట్ చేయడం గమనార్హం.అయితే, ట్రంప్ చెబుతున్నట్లుగా ఈ జలసంధి అమెరికా నియంత్రణలో లేదు. ఫిబ్రవరి చివరిలో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించినందుకు ప్రతీకారంగా ఇరాన్ ఈ జలసంధిని పూర్తిగా మూసివేసింది. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణా ఈ మార్గం గుండానే సాగుతుంది. ఇరాన్ కొత్తగా సముద్రంలో మైన్‌లు అమర్చుతోందని ఆరోపిస్తూ అమెరికా దళాలు మంగళవారం ఈ ప్రాంతంలో కొత్తగా దాడులు ప్రారంభించాయి. ఈ పరిణామాలతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు మరోసారి పెరిగాయి.ట్రంప్ ఇలా భౌగోళిక ప్రాంతాల పేర్లు మార్చడం ఇదే మొదటిసారి కాదు. గత వారం కెనడాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఒంటారియో సరస్సు పేరును 'లేక్ అమెరికా'గా మార్చారు. 2025 జనవరిలో రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికోను 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మార్చి ఉత్తర్వులు జారీ చేశారు. 80 ఏళ్ల ట్రంప్ మొదట సరదాగా, హాస్యంగా ఇలాంటి వ్యాఖ్యలు చేసినా, ఆ తర్వాత వాటిని నిజం చేయడం ఆయనకు అలవాటుగా మారిందని రాజకీయ విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు.

# కొన్నేళ్ల తర్వాతైనా సరైన నిర్ణయం

సినిమాల వసూళ్ల కంటే పోషించిన పాత్రలతో గుర్తుండిపోవడమే తనకు ముఖ్యమని అంటోంది నాయిక తాప్సి. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'గాంధారి' నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సి తన ఖాతాలో రూ.వంద కోట్లు సాధించిన సినిమాలు ఎక్కువగా లేకపోయినా తాను సంతృప్తిగానే ఉన్నానని అంది."బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించని చిత్రాలు చాలానే ఉంటాయి. ఓ పదేళ్ల తర్వాత వాటిని ఉత్తమ చిత్రాలుగా పరిగణిస్తారు. ఆ సినిమాలకు కల్ట్ స్టేటస్ ఇస్తారు. ఇలాంటివి నా కెరీర్‌లో ఎన్నో చూశాను. ఈ అనుభవంతోనే తాత్కాలిక ప్రతిఫలం కన్నా.. నా ఫిల్మోగ్రఫీకే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే నా ఫిల్మోగ్రఫీ శాశ్వతంగా ఉంటుంది. కాలం మారుతుంది. కానీ నా చిత్రాల జాబితా మారదు. కొన్నేళ్ల తర్వాత నా పనిని తిరిగి చూసుకున్నప్పుడు నేను సరైన నిర్ణయం తీసుకున్నాననే భావన నాలో కలగాలి" అని చెప్పుకొచ్చింది తాప్సి.



# సైకలాజికల్ థ్రిల్లర్‌లో త్రిష

భాషలతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక త్రిష. ప్రస్తుతం ఆమె ఖాతాలోకి మరో ప్రాజెక్టు చేరింది. రాజా కృష్ణ మేనన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓ చిత్రంలో త్రిష నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వేదికగా దర్శకుడు, త్రిష కలిసి ఉన్న ఒక ఫొటోను పంచుకుంది. "కొత్త కథ ప్రారంభం. పనోరమా స్టూడియోస్ వారి తొలి తమిళ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. త్రిష, రాధికా శరత్‌కుమార్, అపర్ణా బాలమురళి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా.. సైకలాజికల్ థ్రిల్లర్, మిస్టరీ, అంశాలను మేళవించి హారర్‌తో కూడిన కథను మీకు అందిస్తుంది" అనే వ్యాఖ్యను జోడించింది.
ప్రస్తుతం త్రిష 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది.





# ఏడాదికి ఆరు సినిమాలు చేయడానికైనా సిద్ధమే కానీ...

"ప్రేక్షకులు ఈమధ్య థియేటర్లకు బాగా వస్తున్నారు. ఇన్నాళ్లూ తెలియకుండానే రక్తపాతం, చీకటి నేపథ్యంతో కూడిన కథలు చూసిన వాళ్లంతా ఇప్పుడు సున్నితమైన సరదా సినిమాల్ని కోరుకుంటున్నారు. అలాంటి కథతో చేసిన సినిమానే మా 'రంభ ఊర్వశి మేనక'. రెండున్నర గంటలు హాయిగా నవ్వుకుని ఇంటికి వెళ్లేలా ఉంటుంద"న్నారు అల్లరి నరేశ్. ఆయన కథానాయకుడిగా... అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ సంస్థలపై రూపొందిన సినిమానే 'రంభ ఊర్వశి మేనక'. సురభి, రాశీ సింగ్, విష్ణుప్రియ, ప్రిషా సింగ్ కీలక పాత్రలు పోషించారు. చంద్రమోహన్ చింతాడ దర్శకుడు. రాజేశ్ దండా, నిమ్మకాయల ప్రసాద్ కలిసి నిర్మించిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా కథానాయకుడు అల్లరి నరేశ్ బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

**మళ్లీ మీ శైలి హాస్య సినిమాలపై దృష్టిపెట్టారా? :** మొన్నటివరకూ 'నాంది' తరహా భారమైన సినిమాలు కొన్ని చేశా. కొన్నాళ్లుగా ఎక్కడికి వెళ్లినా 'మీరు చేస్తున్న సీరియస్ సినిమాలు బాగుంటున్నాయి కానీ, మీ శైలి హాస్యాన్ని మాత్రం బాగా మిస్ అవుతున్నాం' అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో కామెడీ కథల్ని ఎంచుకోవడం అనేది నాకొక పెద్ద సవాల్‌గా మారింది. రకరకాల కథలు వింటున్నాను కానీ, అందులో స్పూఫ్ కామెడీ, మరో రకమైన కామెడీ ఉంటోంది కానీ కడుపుబ్బా నవ్వించే స్వచ్ఛమైన హాస్యం మాత్రం ఉండటం లేదు. కామెడీ అనేది నాకు హోమ్‌గ్రౌండ్‌లాంటిది. అక్కడకు వస్తున్నప్పుడు కచ్చితంగా హిట్ కొట్టాలి, సిక్స్ కొట్టాలి. ఆ క్రమంలోనే చంద్రమోహన్ ఈ కథ చెప్పారు. నా శైలి కామెడీతో నేను బాగా కనెక్ట్ అయ్యా. ఇంటిల్లిపాదీ కలిసి హాయిగా నవ్వుకునేలా, ఎక్కడా ద్వంద్వార్థాలు లేని సంభాషణలతో సాగుతుందీ చిత్రం.యమలోకం, ఇంద్రలోకం నేపథ్యంలో గతంలో వచ్చిన సినిమాలతో పోలిస్తే 'రంభ, ఊర్వశి, మేనక' ఎంత ప్రత్యేకంగా ఉంటుందంటే ఏం చెబుతారు? హీరో చనిపోయిన తర్వాత యమలోకానికి వెళతాడు. అక్కడ యముడికీ, హీరోకీ మధ్య సంఘర్షణ చుట్టూ తిరిగాయి ఇదివరకటి సినిమాలు. ఇందులో కథానాయకుడు అలా పైలోకానికి వెళ్లడు. అతనికోసం అక్కడున్న రంభ, ఊర్వశి, మేనకలే కిందకి దిగొస్తారు. ఆ తర్వాత ఏం జరిగిందన్నదే ఈ సినిమా. ఇందులో కథానాయకుడి కుటుంబానికి డ్రామా కంపెనీ ఉంటుంది. ఎప్పటికైనా రాజమౌళి సినిమాలో హీరో అయిపోతానని అనుకుంటాడు. కష్టపడకుండానే అన్నీ సులభంగా అయిపోవాలనుకునే రకం. చుట్టూ ఉన్నవాళ్లూ అతన్ని అదే భ్రమలోనే బతికేలా చేస్తుంటారు. అలాంటివాడికి రంభ, ఊర్వశి, మేనక కిందకి దిగివచ్చాక ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? అతని కల సాకారమైందా లేదా? అనే విషయాలు ఇందులో కీలకం. ఇందులో కథానాయకుడికి ఉన్న సినిమా కలల దృష్ట్యా చాలా సన్నివేశాలు సినీ నేపథ్యంతో ముడిపడి ఉంటాయి. అంతే కానీ, ఎక్కడా స్పూఫ్‌లు ఉండవు.

# రివ్యూ: రోమాంచకం..

రివ్యూ: రోమాంచకం.. సుమంత్ ప్రభాస్, అనంతికల లవ్ డ్రామా మెప్పించిందా?

॥ చిత్రం: రోమాంచకం; నటీనటులు: సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్‌కుమార్, ఉపేంద్ర లిమాయే, వెంకటేశ్ కాకుమాను, నరేంద్ర రవి, మహి, సాయి సోహన్ తదితరులు; సంగీతం: వాసుకి వైభవ్; సినిమాటోగ్రఫీ: పవన్ పప్పుల; కథ, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్, దర్శకత్వం: వేణు గోపాల్‌రెడ్డి; విడుదల: 03-09-2026

దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్‌పై నిర్మించిన చిత్రం 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్‌కుమార్ జంటగా నటించగా, వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రభాస్, విజయ్ దేవరకొండ తదితర అగ్ర కథానాయకులు ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగం కావడంతో విడుదలకు (తీశీఋఅష్ఘ్రుఋఎ తీవశ్రీఋంవ ఋవ) ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిందీ చిత్రం. మరి ఈ మూవీ ఎలా ఉంది? ఎలాంటి వినోదాన్ని పంచింది?

**కథేంటంటే..**

॥ అన్వేష్ (సుమంత్ ప్రభాస్) కళాశాల చదువు పూర్తి చేసుకున్న ఓ యువకుడు. స్నేహితులతో కలిసి ఒక స్టార్టప్ కంపెనీని ప్రారంభించే ప్రయత్నాల్లో ఉంటాడు. రోమాంచకం అనే పేరుతో డేటింగ్ యాప్‌ని తీసుకురావాలనేది అతని ఆలోచన. అమ్మాయిల అబ్బాయిల అవసరాలు తీర్చేందుకే ఈ యాప్ అని చెబుతుంటాడు. ఆ యాప్ ద్వారానే చెన్నైకి చెందిన మైథిలి (అనంతిక సనీల్‌కుమార్) అనే అమ్మాయితో పరిచయం పెంచుకుంటాడు. క్రమంగా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది. మైథిలి పుట్టినరోజు ఎప్పుడో తెలుసుకుని ఆమెని సర్‌ప్రైజ్ చేయాలని చెన్నై వెళతాడు అన్వేష్. ఓ హోటల్‌లో ఉన్నానని, అక్కడికి రావాలని కబురు పెడతాడు. వస్తానని చెప్పిన మైథిలి ఆ వెంటనే ఫోన్‌లోనూ, సోషల్ మీడియా అకౌంట్లలోనూ అన్వేష్‌ని బ్లాక్ చేసేస్తుంది. ఆమె హోటల్‌కు రాకపోవడానికి కారణం ఏంటి? ఆమె మాయం వెనక ఎవరున్నారు? మళ్లీ తిరిగొచ్చిందా లేదా?అన్వేష్, మైథిలి మధ్య ప్రేమ ఉందా లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే.

**ఎలా ఉందంటే?**

॥ ప్రేమ, హాస్యం, ఉత్కంఠ... అనే ఉపశీర్షికతో రూపొందిన సినిమా ఇది. ప్రేమకథ కంటే కూడా మధ్యలో ఆసక్తి రేకెత్తే ఓ చిన్న ఉత్కంఠ, దాని చుట్టూ పండిన హాస్యమే సినిమాకు బలం. అయితే, ఇందులో పైన చెప్పినంత కథ ఉందా? అనిపిస్తుంది. హీరో స్టార్టప్ కథతో సినిమా మొదలవుతుంది కానీ, కాసేపయ్యాక ఆ ఊసే వినిపించదు. హీరో, హీరోయిన్ పాత్రలు నడుచుకునే విధానానికీ ఒక లాజిక్ అంటూ ఉండదు. అయితే ఇలాంటి మైనస్‌లన్నీ మరిచిపోయేలా చేస్తుంది ఇందులోని బడ్డీ కామెడీ. హీరో, అతని స్నేహితుల మధ్య సాగే సన్నివేశాలు, సంభాషణలు కడుపుబ్బా నవ్విస్తాయి. జెన్‌జీ కుర్రాళ్ల అల్లరి, వాళ్లలో కనిపించే అమాయకత్వం, ఫ్రస్టేషన్, ఎన్ని జరిగినా స్నేహితుల కోసం ఒకరికొకరు అండగా నిలిచే తీరు ఇవన్నీ సినిమాకి బలాన్నిస్తాయి.

ఆరంభ సన్నివేశాలు అసలు ఈ కథ ఎటు వెళుతుందో అనే గందరగోళాన్నిరేకెత్తిస్తాయి. హీరో చెన్నైకి వెళ్లినప్పట్నుంచే సినిమా ఆసక్తికరంగా మారుతుంది. అక్కడ ఉన్నట్టుండి కథానాయిక హీరోని బ్లాక్ చేయడంతో కథ కాస్త ఉత్కంఠగా మారిపోతుంది. ఇక్కడి నుంచే అసలు సిసలు రోమాంచకం మొదలవుతుంది.

ద్వితీయార్ధంలో ఉపేంద్ర లిమాయేని పోలీస్‌గా చూపిస్తూ కామెడీ పండించే ప్రయత్నం చేశారు కానీ, అది పెద్దగా ఫలితాన్నివ్వలేదు. అక్కడ కూడా హీరో, అతని స్నేహితుల గ్యాంగ్ మధ్య వచ్చే సన్నివేశాలే హైలైట్‌గా నిలిచాయి. పతాక సన్నివేశాల్లో సందడి, అక్కడ అతిథి పాత్ర చుట్టూ సాగే హంగామా ఆకట్టుకుంటుంది. రీజనల్ ఫీలింగ్ ప్రస్తావనతో సాంబార్, బిరియానీ అంటూ పేలే సంభాషణలు, విరామానికి ముందు ఆత్మహత్య నేపథ్యంలోని సన్నివేశాలు, హీరోయిన్‌కి ఫ్లాట్ ఇప్పించడం కోసం హీరో తన స్నేహితుల్ని మాటలతో బురిడీ కొట్టించే తీరు, పతాక సన్నివేశాల్లో హీరోయిన్ పెళ్లి చుట్టూ సాగే హంగామా సినిమాకి హై ఇస్తాయి. కథ గురించి ఆలోచించకుండా కాసేపు హాయిగా నవ్వుకుంటూ కాలక్షేపం చేయాలనుకునే ప్రేక్షకులకు ఈ సినిమా ఓ మంచి ఎంపిక. నవ్వులకైతే లోటు చేయదు.




**మళ్లీ మళ్లీ చూడాలనిపించే సినిమా ఇది: సందీప్‌రెడ్డి వంగా**

**ఎవరెలా చేశారంటే...**

॥ సుమంత్ ప్రభాస్, (ాబఋఖత్ప్ర ూతీఋఎప్తుం) అనంతిక సనీల్‌కుమార్ (ాఋఖత్ప్తఱఋ ఝఱఅశ్రీఎబఋఝతీ) జోడీ సినిమాకి ప్రధాన ఆకర్షణ. పాటల్లోనూ, సన్నివేశాల్లోనూ ఇద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ పండింది. ఫ్రస్టేషన్‌తో కనిపిస్తూనే కామెడీని పండించాడు సుమంత్ ప్రభాస్. అనంతిక అందంగా కనిపించడంతోపాటు, పాటలు, రొమాంటిక్ సన్నివేశాలతో సినిమాపై ప్రభావం చూపించింది. హీరో స్నేహితుల గ్యాంగ్‌కి మంచి మార్కులు పడతాయి. ప్రతి స్నేహితుల గ్యాంగ్‌కీ కనెక్ట్ అయ్యేలా ఆ పాత్రల్ని తీర్చిదిద్దారు దర్శకుడు. ఆ పాత్రల్లో వెంకటేష్ కాకుమాను, నరేంద్ర రవి, మణి, సోహన్ ఒదిగిపోయారు.నరేంద్ర ఇంకాస్త ఎక్కువగా నవ్వించాడు. పాటలు బాగున్నాయి. రాధా రమణ పాట, చిత్రణ సినిమాకి మరింత ఆకర్షణ. విజువల్స్ ఆకట్టుకుంటాయి. రచనలో సంభాషణలే హైలైట్. హాస్యం పండిందంటే కారణం సంభాషణలే. దర్శకుడు వేణు (=శీఋఅష్ఘ్రుఋఎ ఎఱతీవఛ్శీతీ) ప్రేమ, హాస్యం, ఉత్కంఠ మేళవింపుతో కథ రాసుకోవడం బాగుంది కానీ, ప్రేమ సన్నివేశాలపైనే ఇంకాస్త దృష్టి



## పీసీఓఎస్ ఉన్నా..

# బరువు అదుపులో ఇలా

పీసీఓఎస్.. ఒకసారి వచ్చిందంటే దీర్ఘకాలం పాటు వేధించే ఈ సమస్య.. ఎన్నో అనారోగ్యాల్ని వెంటబెట్టుకొస్తుంది. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత తలెత్తి బరువు పెరగడం కూడా ఇందులో ఒకటి. అయితే పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారిలో కొందరు ఇలా పెరిగిన బరువును తగ్గించుకోలేమన్న భావనలో ఉంటారు. నిజానికి ఇది పూర్తిగా అపోహేనని, పీసీఓఎస్ ఉన్నా.. చక్కటి ఆహార నియమాలు, జీవనశైలి మార్పులతో బరువు తగ్గచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి.. ఇన్సులిన్ హార్మోన్ మన శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకుపోయి బరువు పెరిగేలా చేస్తుంది. పీసీఓఎస్ ఉన్న వారిలో ఈ హార్మోన్ నియంత్రణలో ఉండదు. తద్వారా పెరిగే గ్లూకోజ్ స్థాయులకు శరీరం సరిగ్గా స్పందించదు. ఇది జీవక్రియల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతో క్రమంగా బరువు పెరుగుతాం. అయితే రోజువారీ ఆహారంలో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవడం వల్ల ఇలా పెరిగిన బరువును తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

**పులియబెట్టిన పదార్థాలు**

పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీవక్రియల పనితీరును మెరుగుపరిచి తద్వారా బరువు అదుపులో ఉంచేందుకు సహకరిస్తుంది. అయితే ఇది పీసీఓఎస్ లేని వారి కంటే ఉన్న వారిలో తక్కువగా ఉంటుందని ఓ అధ్యయనంలో తేలింది. ఫలితంగానే పీసీఓఎస్ ఉన్న వారు బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. అందుకే పొట్టలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసుకోవాలంటే పులియబెట్టిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు. ఈ క్రమంలో పెరుగు, ఇడ్లీ, దోసె.. వంటివి మేలు చేస్తాయంటున్నారు.

**ఫైబర్ ఎక్కువగా..!**

ఫైబర్ అధికంగా ఉండే పదార్థాల్ని తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలేయకుండా జాగ్రత్తపడచ్చు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుందంటున్నారు. అందుకే ఫైబర్ అధికంగా ఉండే బీన్స్, బెర్రీస్, అవకాడో, బ్రకలీ, తృణధాన్యాలు, యాపిల్స్, ఎండు ఫలాలు.. వంటివి తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**కొవ్వులూ మంచివేనట!**

కొవ్వులంటేనే బరువు పెరిగిపోతామన్న భావన చాలామందిలో ఉంటుంది. అయితే ఇవే కొవ్వులు బరువు తగ్గించడంలోనూ సహకరిస్తాయంటున్నారు నిపుణులు. అది కూడా మంచి కొవ్వులు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. అవకాడో, ఆలివ్ నూనె, కొబ్బరి నూనె, నట్స్.. వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. తద్వారా ఆకలేయదు. బరువు తగ్గడానికి ఇదీ ఓ మార్గమే. అయితే వీటిని మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ఇవి కూడా!**

గుడ్లు, నట్స్, పాలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు.. వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే పదార్థాల్ని రోజూ తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం ఆకలేయకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా క్రమంగా బరువు తగ్గచ్చు. వ్యాయామం.. అందులోనూ బరువులెత్తే వర్కవుట్లు వారానికి మూడు రోజుల పాటు క్రమంగా చేయడం వల్ల బరువు తగ్గడంతో పాటు నడుం చుట్టూ పేరుకుపోయిన కొవ్వులు కూడా కరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు 6-8 గంటల పాటు సుఖ నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా-ధ్యానం.. వంటివీ పీసీఓఎస్ ఉన్న మహిళల్లో బరువు తగ్గించడానికి దోహదం చేస్తాయి. అలాగే మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా సప్లిమెంట్లు తీసుకుని కూడా బరువును అదుపులోకి తెచ్చుకోవచ్చు.

# ఆరోగ్యం

## కనుబొమ్మల్లో చుండ్రు..

# వీటితో చెక్



చుండ్రు.. చలికాలంలో చాలామందిని వేధిస్తుంటుందీ సమస్య. సాధారణంగా చుండ్రు అంటే కుదుళ్లలోనే వస్తుంటుంది. కానీ కొంతమందిలో ఇది కనుబొమ్మల్లోనూ వస్తుందంటున్నారు నిపుణులు. ఈ సమస్యను దూరం చేసుకోవడానికి కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయని చెబుతున్నారు. చుండ్రు.. చలికాలంలో చాలామందిని వేధిస్తుంటుందీ సమస్య. సాధారణంగా చుండ్రు అంటే కుదుళ్లలోనే వస్తుంటుంది. కానీ కొంతమందిలో ఇది కనుబొమ్మల్లోనూ వస్తుందంటున్నారు నిపుణులు. ఈ సమస్యను దూరం చేసుకోవడానికి కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..



**బాదంనూనెతో..**

కనుబొమ్మల్లో చుండ్రు రావడానికి పొడిచర్మతత్వం కూడా ఓ కారణమే అంటున్నారు నిపుణులు. ఇలాంటి వారు కొద్దిగా బాదం నూనె తీసుకొని గోరువెచ్చగా చేసి.. దాంతో కనుబొమ్మలకు రోజూ కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. మరుసటి రోజు ఉదయాన్నే చల్లటి నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఈ చిట్కాను రోజూ రాత్రి నిద్రపోయే ముందు పాటించడం వల్ల మెరుగైన ఫలితాలు పొందచ్చని చెబుతున్నారు నిపుణులు.

**వేపనూనెతో..**

వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. వివిధ రకాల చర్మ సమస్యలను ఇవి నివారిస్తాయి. కొద్దిగా వేపనూనెను చుండ్రు ఉన్న కనుబొమ్మలపై అప్లై చేసుకోవడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.

**ఇవి కూడా..**

రాత్రంతా నానబెట్టిన మెంతులను మెత్తటి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని కనుబొమ్మలకు అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని కనుబొమ్మలపై అప్లై చేసి మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి!**

కనుబొమ్మలకు ఏ పదార్థాలు అప్లై చేసినా అవి కళ్లలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కనుబొమ్మల్లో చుండ్రు సమస్య ఉన్నప్పుడు మేకప్‌కి వీలైనంత దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు. అలాగే విటమిన్ 'సి' అధికంగా ఉన్న పదార్థాలను డైట్‌లో భాగం చేసుకోవాలి. రోజూ సరిపడినన్ని నీళ్లు తాగాలి. ఈ చిట్కాలు, జాగ్రత్తలతో పాటు నిపుణుల సలహాలు, సూచనలు పాటిస్తే త్వరగా సమస్య నుంచి విముక్తి పొందచ్చు.

# పాపాయికి ఎక్కిళ్లు వస్తుంటే..

పసిపిల్లలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య ఎదురైనా, వారు ఏ విషయంలో ఇబ్బంది పడినా తల్లి మనసు తల్లడిల్లిపోతుంది. ఆ సమయంలో అసలు వారికి ఏం జరిగిందో అర్థం కాని పరిస్థితి కొత్తగా తల్లైన మహిళలది! అందుకే బుజ్జాయిల్ని అనుక్షణం ఎంతో జాగ్రత్తగా, కంటికి రెప్పలా కాపాడుకుంటారు తల్లులు. ఈ క్రమంలో కొంతమంది అమ్మలు వారి చిన్నారులకు ఎక్కిళ్లు వచ్చినా తట్టుకోలేరు. ఇంత చిన్న పాపాయికి కూడా ఎక్కిళ్లు వస్తాయా? అంటూ సందేహిస్తారు. అయితే పుట్టినప్పటి నుంచి ఏడాది వయసొచ్చే వరకు చిన్నపిల్లల్లో ఎక్కిళ్లు రావడం సర్వసాధారణమని, దానికి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదంటున్నారు పిల్లల వైద్య నిపుణులు.

**బర్పింగ్ చేయాలి!**

అది బాటిల్ ఫీడింగ్ అయినా, తల్లిపాలు తాగినా.. ఇలా పిల్లలు పాలు తాగే క్రమంలో పొట్టలోకి కాస్త గ్యాస్ వెళ్లడం కామనే. పొట్టలో గ్యాస్ ఎక్కువ కావడం వల్ల కూడా ఎక్కిళ్లు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని బయటికి పంపించడానికి చిన్నారులు పాలు తాగే క్రమంలో మధ్యమధ్యలో కాస్త గ్యాప్ ఇస్తూ బర్పింగ్ (పాపాయిని కూర్చోబెట్టి నెమ్మదిగా వెన్ను పైనుంచి కింది దాకా తట్టడం) చేయమని సూచిస్తున్నారు. తద్వారా ఎక్కిళ్లు కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. బాటిల్ ఫీడింగ్ ఇస్తున్న పాపాయికి నాలుగు టేబుల్‌స్పూన్ల పాలు తాగాక గ్యాప్ ఇస్తూ.. ఆ మధ్యలో కాసేపు బర్పింగ్ చేయాలని, ఇక నేరుగా తల్లిపాలు తాగే చిన్నారులు ఒక రొమ్ములోని పాలు తాగడం పూర్తయ్యాక కాసేపు బర్పింగ్ చేయాలని వైద్యులు సూచిస్తారు. ఇలా బర్పింగ్ చేసిన తర్వాత నెమ్మదిగా వెన్ను పైనుంచి కింది దాకా రాయాలి. తద్వారా వారికి పొట్టలోని గ్యాస్ బయటికి వెళ్లిపోయి కాస్త ఉపశమనం కలుగుతుంది.

**ప్యాసిఫయర్‌తో...**



పాలు తాగే క్రమంలో పొట్టలోకి వెళ్లే గ్యాస్ కారణంగా చిన్నారులందరిలో ఎక్కిళ్లు రావని, కొంతమంది పిల్లల్లో ఎక్కువగా నవ్వడం వల్ల కూడా ఎక్కిళ్లు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు వైద్యులు. అయితే ఇలాంటప్పుడు వారి నోట్లో ప్యాసిఫయర్ (తేనెపీక) పెట్టడం వల్ల డయాఫ్రమ్ రిలాక్సయి తద్వారా నెమ్మదిగా ఎక్కిళ్లు తగ్గే అవకాశముందని వారంటున్నారు.

**బాటిల్ చెక్ చేయండి!**

చిన్నారుల్లో తరచూ ఎక్కిళ్లు వస్తున్నాయంటే వారు పాలు తాగే బాటిల్‌ను కూడా ఓసారి చెక్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే వారు తాగే బాటిల్ ద్వారా గాలి ఎక్కువగా కడుపులోకి వెళ్లడం వల్ల కూడా ఈ సమస్య పదే పదే ఎదురవుతుంటుంది. కాబట్టి చిన్నారులకు నేరుగా తల్లిపాలు పట్టించడం.. అలా వీల్లేని పక్షంలో నాణ్యమైన బాటిల్‌ని ఉపయోగించడం మంచిది. తద్వారా ఎక్కిళ్ల సమస్య చిన్నారుల్ని వేధించకుండా జాగ్రత్తపడచ్చు.

**ఎంతకీ తగ్గట్లేదా?**

కొంతమంది చిన్నారుల్లో ఎక్కిళ్లు వచ్చిన కాసేపటికి వాటంతటవే తగ్గిపోవడం గమనిస్తుంటాం. అలాకాకుండా ఎన్ని చిట్కాలు పాటించినా తగ్గకపోతే గనుక వారిని వెంటనే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లడం మంచిదనేది నిపుణుల అభిప్రాయం. ఎందుకంటే కొందరు పిల్లల్లో కొన్ని ఆరోగ్య సమస్యలుంటే కూడా ఎక్కిళ్లు వస్తాయంటున్నారు పిల్లల వైద్యులు. కాబట్టి వాటంతటవే తగ్గుతాయని నిర్లక్ష్యం చేయకుండా పదే పదే ఎక్కిళ్లు వచ్చినా, ఎక్కువసేపు తగ్గకుండా చిన్నారుల్ని ఇబ్బంది పెట్టినా డాక్టర్‌ని సంప్రదించడం మంచిది.

ఈ చిట్కాలు సైతం..

చిన్నారుల్లో ఎక్కిళ్లు రాకుండా ఉండడమనేది జరగకపోవచ్చు.. కానీ కొన్ని చిట్కాలు పాటించడం వల్ల వచ్చే అవకాశం తక్కువగా ఉందంటున్నారు వైద్యులు. చిన్నారికి బాగా ఆకలేసినప్పుడే పాలు పట్టడం లేదా పాలివ్వడం. పాలు కొద్దికొద్దిగా ఎక్కువసార్లు పట్టడం. పాలు పట్టాక పాపాయిని కొద్దిసేపు నిటారుగా కూర్చోబెట్టడం. బాటిల్ ఫీడింగ్ అయితే బాటిల్ నిపుల్ పూర్తిగా బేబీ నోట్లో ఉండేలా చూసుకోవడం.. అలాగే వారికి పాలు అందుతున్నాయా లేదా గమనించడం. ఒకవేళ ఏం చేసినా ఎక్కిళ్లు తగ్గకపోతే మాత్రం వెంటనే వారిని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లడం మంచిదన్న విషయం గుర్తుంచుకోండి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com